## ఇంటర్ ఫలితాల్లో

# శ్రీ చైతన్య ప్రభంజనం

## అన్ని విభాగాల్లోనూ ఖమ్మం శ్రీ చైతన్య దే హవా

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం ఫలితాల్లో శ్రీ చైతన్య ఖమ్మం విద్యార్థులు అన్ని విభాగాల్లో రికార్డు స్థాయిలో ఫలితాలను సాధించారు. అత్యుత్తమ మార్కు లతో విజయ కేతనం ఎగురవేశారు. సీనియర్ ఎంపిసి విభాగంలో 992/1000 మార్కులతో ఇద్దరు, సీనియర్ బైపిసి విభాగంలో 992/1000 మార్కులతో ఇద్దరు విద్యార్థులు ర్యాంకులు సాధించారని కళాశాల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్యలు తెలిపారు. జూనియర్ ఎంపిసి విభాగంలో అత్యధికంగా 11 మంది విద్యార్థులు 467/470 మార్కులు సాధించారు. జూనియర్ బైపిసి విభాగంలో 436/440 మార్కులు సాధించి అత్యుత్తమ మార్కులు సాధించారు. ఆర్ట్స్ విభాగంలో జూనియర్ సిఈసి విభాగంలో 490/500 మార్కు లతో, జూనియర్ హెచ్ఐసి విభాగంలో 184/500 మార్కులతో, సీనియర్ ఎంఈసి విభాగంలో 985/1000 మార్కులు, సీనియర్ సిఈసి విభాగంలో 963/1000 మార్కులు సాధించి విజయ కేతనం ఎగురవేశారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీలకమైన ఇంటర్ దశలో విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా సరైన ప్రణాళికను ఏర్పరచి జాతీయ స్థాయిలో ప్రతిభకనబర్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థు లను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, అకాడమిక్ డైరెక్టర్ బి. సాయిగీతిక, డిజిఎం సిహెచ్ చేతన్మధూర్, అకాడమిక్ డీన్ ఎస్ఆర్ఎస్ఓ వర్మ, ఏజీఎంలు సిహెచ్ బ్రహ్మం, జి. ప్రకాష్, గోపాలకృష్ణ, ప్రిన్సి పాళ్లు, రవీందర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.





# 'వల్లోజు'కు అభినందనలు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం (నూతన కలెక్టరేట్) పౌర సంబంధాల శాఖలో సుదీర్ఘకాలంగా పనిచేస్తూ పదోన్నతి పొందిన వల్లోజు శ్రీనివాసులు ను టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) నాయకులు అభినందించారు. అదనపు పౌర సంబంధాల శాఖ అధికారిగా ఖమ్మం జిల్లాలోనే నియమించడంపై పట్ల టియుడబ్ల్యూజే నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పదోన్నతి పొంది, ఉన్నచోటనే పనిచేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. వల్లోజు శ్రీనివాస్ కు శు భాకాంక్షలు తెలిపి, అభినందిస్తూ ఆయనకు పుష్ప గుచ్ఛం అందించారు. జర్నలిస్టుల సమస్యల పట్ల మరింత అంకితభావంతో పనిచేయాలని, ఎల్లవేళలా పాత్రికేయులకు అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే నాయకులు వల్లోజుకు సూచించారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు సాంబశివరావు , యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, టెంజూ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజనీకాంత్, సీనియర్ జర్నలిస్టులు చక్రవర్తి, పురుషోత్తం, ఇతర జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.